# బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం**
**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండు బానేష్**

**వాస్తవం : చెన్నూర్ ఆర్సి**

కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథపై నమోదైన ఫోక్సో కేసులో వెంటనే అరెస్టు చేసి నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘంరాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండు బానేష్ అన్నారు. హైదరాబాద్ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 8న మైనర్ బాలిక ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు ఐదు రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. పోక్సో కేసుల్లో నిందితుడిని వెంటనే అరెస్టు చేసి విచారణ చేపట్టాల్సిన నిబంధనలు ఉన్నప్పటికీ అమలు చేయడం లేదని, గతంలో కూడా బండి సాయి భగీరథ పై ఈ వ్ టీజింగ్, ర్యాగింగ్, దాడుల ఆరోపణలు వచ్చాయని, ఈ కేసు నుంచి తప్పించుకునేందుకు బాధిత బాలికపై కౌంటర్ కేసులు నమోదు చేయడం దుర్మార్గమని, రాజకీయ, ఆర్థిక ప్రభావంతో కేసును



మాపి చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.అలాగే కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని, బానేష్ డిమాండ్ చేశారు,

# ఇంకుడు గుంతలని తలపిస్తున్న కొండపూర్ (యాప)రోడ్డు

**మా ఓట్లతో పాలకులకు అవసరం మాతో ఏం అవసరం అంటున్న కొండాపూర్ (యాప)ప్రజలు**

**వాస్తవం : కాసిపేట**

మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం, కొండాపూర్ (యాప) వద్ద రోడ్డు గత కొన్ని సంవత్సరాలుగా పగుళ్లు తేలి కిందకు కుంగి,భారీ నుంచి అతి భారీ గుంతలు ఏర్పడ్డాయి. ఈ సందర్భంగా కొండాపూర్ (యాప) ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు మాట్లా





డుతూ..వర్షాకాలంలో గుంతలు నీటితో నిండి ఉండడం వలన ఏ గుంత ఎక్కడ ఉందో తెలియక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని. హెవీ లోడ్‌తో ఉన్న భారీ వాహనాల కట్టలు విరిగి వాహనదారులకు ఆర్థికంగా తీవ్రమైన నష్టాన్ని కలుగజేస్తున్నాయని .ద్విచక్ర త్రి చక్ర వాహనదారులు ఆ గుంతలలో పడి కాళ్లు చేతులు విరగొట్టుకున్న సందర్భాలు కోకొల్లలని చెప్పుకొచ్చారు.ఇంత జరిగినా ఆర్ అండ్ బి అధికారులు కానీ ప్రజా పాలకులు గాని పట్టించుకున్న సందర్భాలు లేవని, పాలకులకు తమ ఓట్లు మాత్రమే కావాలని తమ బాగోగులు ఎవరికి పట్టవని, తమ ఓట్లతో గెలిచి తమ పన్నులతో ప్రభుత్వాన్ని నడుపుతున్న ప్రజా ప్రతినిధులకు గెలిచిన తర్వాత తమతో ఏం పని ఉంటుందని ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు, మాది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ప్రజా ప్రతినిధులు ఈ రోడ్డును చూసి తగిన మరుమత్తులు చేయకపోతే ప్రయాణికుల ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని, ప్రాణ నష్టం జరగకముందే తగిన మరమ్మతులు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ప్రజాప్రతినిధులను కోరుతున్నామన్నారు.

# ఎక్కడ కూర్చోవాలి? ఎలా పనిచేయాలి?

**ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ కార్యాలయ దుస్థితి ఇదీ..**

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట :**

గత 30 సంవత్సరాలుగా ఎల్లారెడ్డిపేట గ్రామంలో కొనసాగుతున్న ఎక్సైజ్ శాఖ కార్యాలయం ప్రస్తుతం దయనీయ పరిస్థితుల్లో కొనసాగుతోంది. వర్షాకాలం వస్తే కార్యాలయంలో ఉండటమే కష్టసాధ్యంగా మారిందని సిబ్బంది, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కూల్చివేత పేరుతో కార్యాలయంలోని రెండు గదులు పూర్తిగా ధ్వంసం కావడంతో, మిగిలిన రెండు గదుల్లోనే సీఐ, ఎస్ఐలు, రికార్డు సిబ్బంది ఇబ్బందులు పడుతూ విధులు నిర్వహిస్తున్నారు.కార్యాలయంలో ఎక్కడ కూర్చోవాలి, ఎక్కడ పని చేయాలనే పరిస్థితి నెలకొనడంతో అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి అందిస్తున్న ఎక్సైజ్ శాఖకు సరైన భవనం లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోందని ప్రజలు విమర్శిస్తున్నారు. మండల కేంద్రంలోనే మద్యపాన శాఖకు స్థలం కేటాయించినప్పటికీ, కొత్త భవనం నిర్మాణం లేదా తాత్కాలికంగా అనుకూల ప్రదేశానికి తరలింపు వంటి చర్యలు చేపట్టకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వేసవి కాలంలోనే పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే, వర్షాకాలంలో మరింత ఇబ్బందులు తలెత్తే అవకాశముందని అంటున్నారు.“మాకేం చేసేది లేదు.. మేము బదిలీ అయిపోతాం” అన్నట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పై అధికారులు వెంటనే స్పందించి, ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ కార్యాలయానికి సరైన భవనం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# నిరుపేద ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం ఒక వరం

**సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజ్ గౌడ్**



**వాస్తవం : మనోహరాబాద్:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేద ఆడబిడ్డలకు ఒక వరం లాంటిదని సర్పంచ్ మద్దూరి నవ్య నాగరాజుగౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్‌లు అన్నారు. మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామానికి సంబంధించిన పది కల్యాణ లక్ష్మి చెక్కులు మంజూరు అయినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్,ఉప సర్పంచ్‌లు పాలక వర్గ సభ్యులతో కలిసి పది మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు,లబ్ధిదారులు, పంచాయతీ సెక్రటరీ ప్రియాంక,వీఆర్ఏ వేణు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల ముందస్తు చర్యలు



**11కేవీ లైన్ల కింద వృక్షాల తొలగింపు**

**వాస్తవం : మద్దూరు**

మద్దూరు మండలంలోని లద్నూరు గ్రామంలో రాబోయే వర్షాకాలం దృష్ట్యా విద్యుత్ అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా విద్యుత్ అధికారులు, సిబ్బంది 11కేవీ విద్యుత్ లైన్ల కింద ఉన్న వృక్షాలను తొలగిస్తున్నారు. వర్షాకాలంలో ఈదురుగాలులకు వైర్లపై చెట్లు,కొమ్మలు విరిగిపడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, లైన్లు తెగి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని విద్యుత్ అధికారులు తెలిపారు. దీన్ని నివారించేందుకే ముందస్తుగా లైన్ల కింద, సమీపంలో ఉన్న వృక్షాల కొమ్మలను, చెట్లను తొలగిస్తున్నామని వారు వివరించారు. సిబ్బంది పొలాల్లో 11కేవీ లైన్ల కింద ఉన్న చెట్లను నరికి తొలగిస్తున్నారు. వర్షాకాలం సిద్ధతలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఈ పనులు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా వారు లైన్ మెన్ నాగరాజు, అసిటెంట్ లైన్ మెన్స్ శ్రీనివాస్ రెడ్డి, సిద్దా రెడ్డి జూనియర్ లైన్ మెన్ ఇలియాజ్ వీఊడబ్ల్యూ ఆంజనేయులు పాల్గొన్నారు.

